# అనిత్యం

ఒక్క రాత్రిలో

పర్వతాలను కదిలించకు

మహావృక్షాలను పెకలించకు

నిశాగానం విను

అరమూసిన కన్నులతో

నడిరేయి నల్లని సంగీతాన్ని గ్రోలు

నురగల అంతరంగం. . అలల సద్దు

మెరిసే గవ్వలు. . మోగే శంఖాలు

తడిచిన ఇసుక మీద. .

బుడగలతో అంతర్ధానమవుతున్న

పాదాల ముద్రలు. .

నిమీలిత నేత్రాలతో

నిశ్శబ్దంగా వీక్షించు

నిద్రించు

స్వప్నవ్యూహాల అభిమన్యూ. .

రేపు..జలతారు మబ్బు!

29.01.92